## అధ్యాయము 17

# దేశమును గూర్చి అబ్రాహాముతో దేవుని నిబంధన

17వ అధ్యాయములో, మరలా దేవుడు అబ్రాహామునకు, అతని కుటుంబమునకు దేవుడు చేయబోవుచున్న నిబంధనను గూర్చి మాటలడెను. సున్నతి అనే ఆచారమును ఆ నిబంధనకు గుర్తుగా దేవుడు అబ్రాహామునకును అతని వంశస్తులకును ఇచ్చెను. దేవుని ప్రణాళికలో ఉన్నారనుటకు గుర్తింపుగా అబ్రాహాము యొక్కయు, శారా యొక్కయు పేర్లు మార్చబడెను (17:5,15).

### అబ్రాహాముకు ఇవ్వబడిన క్రొత్త పేరు (17:1–8)

**[1]అబ్రాము తొంబదితొమ్మిది యేండ్లవాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై
– నేను సర్వశక్తి గల దేవుడను; నా సన్నిదిలో నడచుచు నిందారహితుడవై
యుండుము. [2]నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను
అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను. [3–4]అబ్రాము సాగిలపడి
యుండగా దేవుడతనితో మాటలాడి–ఇదిగో నేను నియమించిన నా నిబంధన నీతో
చేసియున్నాను; నీవు అనేక జనములకు తండ్రివగుదువు. [5]మరియు ఇకమీదట నీ
పేరు అబ్రాము అనబడదు; నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని
గనుక నీ పేరు అబ్రాహాము అనబడును. [6]నీకు అత్యధికముగా సంతానవృద్ధి
కలుగజేసి నీలోనుండి జనములు వచ్చునట్లు నియమించుదును, రాజులును
నీలోనుండి వచ్చెదరు. [7]నేను నీకును నీ తరువాత నీ సంతానమునకును దేవుడనై
యుండునట్లు, నాకును నీకును, నీతరువాత వారి తరములలో నీ సంతతికిని మధ్య
నా నిబంధన నిత్య నిబంధనగా స్థిరపరచెదను. [8]నీకును, నీతరువాత నీ సంతతికిని
నీవు పరదేశివైయున్న దేశమును, అనగా కానానను దేశమంతటిని
నిత్యస్వాస్థ్యముగా ఇచ్చి వారికి దేవుడనై యుందునని అతనితో చెప్పెను.**

**వచనము 1.** 16వ అధ్యాయములో పేర్కొనబడిన సంఘటనలకు 13

సంవత్సరాల తరువాత జరిగిన సంఘటనలు 17వ అధ్యాయములో పేర్కొనబడెను. దేవుడు అబ్రాహామునకు ప్రత్యక్షమైన సమయానికి **అబ్రాహాము యొక్క వయస్సు తొంబదివ–తొమ్మిది సంవత్సరములు** (16:16). దేవుడు తనకు తాను సర్వశక్తి గల దేవునిగా (אֵל שַׁדַּי, *'El Shadday*[1]) ప్రత్యక్షపరచుకొనెను. యెహోవా (ప్రభువు)[2] అనే పేరు కంటె ముందుగా పితరులు దేవునిని ఎల్ షద్దాయ్ గానే ఎరిగియున్నారు.

ఎల్ షద్దాయ్ అనే పదము యొక్క మూలములను మరియు అర్థమును గూర్చి వివరముగా తెలుసుకొనుటకు సరైన ఆధారములు లేవు. దేవుని నామముగా షద్దాయ్ పాత నిబంధనలో నలభై–ఎనిమిది సార్లు ఉపయోగించబడినది మరియు ఈ పదమునకు ముందు ఎల్ అను మాట ఏడు సార్లు ఉపయోగించబడినది (ఎల్ షద్దాయ్; 17:1; 28:3; 35:11; 43:14; 48:3; నిర్గమ.6:3; యెహెజ్కేలు 10:5). LXXలో షద్దాయ్ అను పదమునకు παντοκράτωρ (*pantokratōr*) "సర్వశక్తిమంతుడుగా" తర్జుమా చేసెను. దానిని బట్టి KJV షద్దాయ్ అను మాటను "సర్వశక్తిగలవాడు" గా తర్జుమా చేసెను. బబులోను తాల్మూదు ప్రకారం పండితులు ఈ పదమునకు "(తనకు తాను) చాలినవాడు"[3] అను అర్థమును తెలియచేసిరి. షద్దాయ్ అను పదమునకు అసలైన అర్థమేమనగా "పర్వతము యొక్క దేవుడు," కనానీయులు తమ దేవుళ్లు పర్వతములలో నివసిస్తారు[4] అనే నమ్మికను కలిగి ఉండుట వలన ఈ పదము ఉపయోగించబడెను.

పైన ఉదహరింపబడిన పదజాల వివరణను మించి, షద్దాయ్ అను పదము ఉపయోగించబడిన ప్రతి చోట దేవుని యొక్క ఘనతను మరియు శక్తిని చూపించుచున్నది (నిర్గమ. 6:3; సంఖ్యా. 24:4,16; యోబు 11:7). షద్దాయ్ అను ఈ పదము కొన్నిసార్లు సంతానము, దేశము మరియు దేవుని చిత్త నేరవేర్పును గూర్చిన వాగ్దానములు బయలుపరచబడినప్పుడు ఉపయోగించబడెను (28:3; 35:11; 43:14; 48:3; 49:25). ఎల్ షద్దాయ్ అను చరిత్ర గల ఈ దేవుడు, గొడ్రాల్లను పిల్లలుగల తల్లిగా చేయును. అయన తన చిత్తమును బట్టి దేశములను హెచ్చించును, ప్రకృతిని లోపరచుకొనును.

అబ్రాహాముకు "సర్వశక్తి గల దేవునిగా" ప్రత్యక్షపరుచుకొన్న తరువాత, **తన ఎదుట నిందారహితముగా నడువుము** అని అతడికి ఆజ్ఞాపించెను. మొదటిగా, అబ్రాహామును దేవుడు ఒక పరిశుద్ధమైన, యథార్థమైన జీవితమును జీవించుటకు పిలిచెను అని అర్థమునిచ్చును. కానీ అటువంటి జీవితం జీవించుట అనేది అసాధ్యమైనందున ఈ మాట నిరుత్సాహముతోను, నిరాశతోను కూడినదిగా కనబడును. "నా సన్నిధిలో నడుచుచూ" అను మాటకు అబ్రాహాము ఎల్లపుడు దేవుని యొక్క సన్నిధిని అనుభవించవలెను అని అర్థము. దేవుడు ఎల్లపుడు తాను అబ్రాహామునకు నిత్యము విడువక ఎడబాయక తోడుగా ఉండునని

తెలుపుచుండెను (హెబ్రీ. 13:5, 6). “నిందారహితముగా జీవించుట” (תָּמִים, *thamim*) అనగా ఎటువంటి పాపము లేకుండా ఉండుట అని కాదు; ఇది “దేవుని యొక్క వ్యక్తిత్వమునకు మరియు షరతులకు సమర్పణలో” ఒకరు “సంపూర్ణముగాను” లేక “హృదయపూర్వకముగాను” ఉండుట[5] (6:9 యొక్క వివరణ చూడుము).

దావీదు యొక్క జీవితములో ఎలాగు “దేవుని ఆజ్ఞలను విడిచిపెట్టకుండా,” “నిందారహితునిగా” (*thamim*) జీవించేనో మనము గ్రహించవచ్చును (2 సమూ. 22:23, 24). దీని అర్థము దావీదు పాపము చేయనివాడని కాదు, ఎందుకనగా బైబిలు గ్రంథములో అతడు చేసిన ఘోరమైన పాపములు గూర్చి కుడా తెలియజేయబడెను (2 సమూ. 11:1–27; కీర్తనలు 51:1–19). దావీదు కొన్నిసార్లు పాపము చేసినప్పటికీ అతడు ఎల్లప్పుడూ దేవునికి చెందినవాడిగానే వుండాలని ఆశించినవాడు. దావీదునకు పాపము చేయటమే జీవిత విధానము కాదుగాని, కొన్ని సమయాలలో తన స్వభావ విరుద్ధముగా ప్రవర్తించెను. దావీదునకు దేవునితో గల సమర్పణ జీవితమునకు, నిజమైన పశ్చాత్తాపమునకు, తద్వారా పొందిన దేవుని క్షమాపణకు, పాపము బహు విరుద్ధమైనది (2 సమూ. 12:13; కీర్తనలు 32:1, 2, 5).

అబ్రాహాము సంపూర్ణ సమర్పణతో దేవుని చిత్తానికి లోబడి, విశ్వాసముతో దేవుని ఎదుట నడవాలన్నది దేవుని ఆశయై యున్నది. కాని అబ్రాహాము దేవుడు కోరిన ఉన్నతమైన విధానములో అయా సమయాలలో జీవించలేకపోయెను (12:11–13; 20:1–3). అతడు పాపము చేసినప్పుడు దేవునికి అవిధేయుడై, దేవునితో తనకు గల సమర్పణ విషయములో దిగజారెను. దీనిని బట్టి అతడు నీతిమంతునిగా తీర్చబడినది క్రియల ద్వారా కాక దేవుని కృప ద్వారా మాత్రమే అని తెలియును. దావీదునకు వలె, అబ్రాహామును కూడా దేవుడు క్షమించి తన అపరిమితమైన దయను కురిపించి మరెన్నడూ ఆ పాపమును లక్ష్యపెట్టలేదు (రోమా. 4:1–8).

**వచనము 2.** దేవుడు ఎందునిమిత్తము తన నిబంధనను అబ్రాహాముతో స్థిరపరచెనో స్పష్టముగా తెలియదు, ఎందుకనగా దేవుడు ముందుగానే ఆలాగు చేసెను 15:18. “స్థిరపరుచుట” נָתַן (*nathan*) అను పదమునకు ఇచ్చుట అని అర్థము. ఆ నిబంధన చేసి ఇంచుమించు పదమూడు సంవత్సరములు గడిచెను. గనుక దేవుడు అబ్రాహాముతో చేసిన మొదటి నిబంధనను మరల “రూఢిపరచుటకు” లేక మరల “బలపరుచుటకుగాను” ఈ మాటలు పలికెను. అంటే దేవుడు తన నిబంధనను నూతనపరచుచుండెను.

మొదటి నిబంధన దేవుడు మాత్రమే స్థిరపరచువాడిగా చూపించి, ఇక అబ్రాహాము యొక్క విధేయత యొక్క అవసరతను ప్రస్తావించలేదు. కానీ, ఈ సందర్భములో దేవుడు ఈ నిబంధనలో మూడు భాగాలను గుర్తించి, నిబంధనలో

ఉన్న వారికి భాధ్యతలు కేటాయించెను. ఆ మూడు, మొదటిగా "నేను (యెహోవా) ..." (17:4–8) రెండవదిగా "నీవు (అబ్రాహాము) ..." (17:9–14) ఇక మూడవదిగా "శారాయి ..." (17:15,16). తరువాత, దేవుడు ఈ నిబంధనలోని భాగస్వాములకు ప్రాముఖ్యమైన విధులను నిర్ణయించుటకు ముందు, అబ్రాహాము యొక్క సామాన్య కర్తవ్యం నిర్దోషమైన విధేయత కలిగిన మంచి స్వభావం కలిగియుండుట. అంతేకాక అబ్రాహాము వాగ్దాన నేరవేర్పును దేవుడు తన సమయములో, తన చిత్తానుసారముగా నేరవేర్చునని పూర్తిగా విశ్వసించాలి. అనగా, ఈ నిబంధనకు సంబంధము లేని మరిదేనివైపు చూడకూడదు.

ముందు అధ్యాయములో, శారా గర్భము ధరించక పోవుటవలననే సందేహామునకు కారణమాయెను. ఇప్పుడు అబ్రాహాము యొక్క తొంబది తొమ్మిదవ ఏట శక్తిలేనివాడు ఆయెను. వారిద్దరి శరీరములు మృతతుల్యమైనవి (రోమా. 4:19), ఈ పరిస్థితిలో సహజ సంబంధమైన గర్భధారణకు సాధ్యత లేదు. దాని సారాంశమేమనగా, దేవుడు గర్భధారణకు గల మానవ మార్గాములన్నింటిని మూసివేసెను. వారు "విశ్వాసమును అవలంబింపవలసిన" వారైరి (గలతీ. 3:23); దేవునియందు విశ్వాసముంచుట అనునది మాత్రమే వారికి మిగిలియున్నది. ఇంత గొప్ప అధిగమింపలేని అడ్డంకి అబ్రాహాము ముందు ఉన్నప్పటికిని దేవుడు **నిన్ను నేను అత్యధికముగా విస్తరింపచేసేదను** అను వాగ్దానము మరొకసారి చేసెను.

**వచనము 3**. దేవుని ప్రత్యక్షతను చూచి మరియు ఆయన స్వరమును వినిన **అబ్రాహాము సాష్టాంగపడెను**. ఈ విధముగా చేయుట, ఉన్నత స్థాయిలో ఉన్న వారి ఎదుట గౌరవసూచకముగా చేసే పని (37:9, 10; 42:6; 44:14; 48:12; 2 సమూ. 9:6; 1 రాజులు 18:7). ఈ సందర్భములో ఉన్నత స్థాయిలో ఉన్నది దేవుడు. సాష్టాంగపడుట లేక తలవంచుట అనేది దేవుని ఎదుట మనము కనపరిచే భయమునకు, గౌరవమునకు మరియు ఆరాధనకు మన స్పందన అయివున్నది (24:52; నిర్గమ. 34:8; లేవీ. 9:24; యెహో. 5:14; యెహెజ్కేలు1:28). అబ్రాహాము తన దీనత్వమును మరియు దేవుని మాట వినుటకు తన ఇష్టమును కనుపరచుటయు, తన మాటలను మించి, క్రియారుపకమైన విధానముల ద్వారా తెలియచేసేను.

**వచనము 4**. ప్రారంభ మాటల ద్వారా, మాట్లాడిన వారిని తెలుసుకొనగలము. **నిబంధనను** గుర్చిన దేవుని బాధ్యతలు ప్రకటింపబడెను: **ఇదిగో నేను ...** అనే ఈ మాట ద్వారా, దేవుడే అబ్రాహామును ఒక "గొప్ప దేశమునకు" (12:2), **అనేక మంది** "వారసులకును" (15:5)[6] మూలపురుషునిగా చేయుదును అన్న వాగ్దానమే కాక **అనేక దేశములకు తండ్రిగా చేయుదును** అని దేవుడు పలికెను. ఈ వాగ్దానమునకు దేవుని యొక్క నిబద్ధతను తెలియజేయుటకుగాను ఈ రచయిత అబ్రాహాము వంశావళి నుండి అనేక శాఖలను గుర్తించెను. అదేమనగా, రాబోవు

తరములలో అబ్రాహాము భార్య అయిన కెతూరా యొక్క కుమారుల ద్వారాను (25:1–4) కుమారుడైన ఇష్మాయేల్ ద్వారాను (25:12–18), అతని మనుమడైన ఏశావు ద్వారాను (36:1–43) దేశములను ఏర్పరచబోవుచున్నాడు.

**వచనము 5**. వాగ్దానము యొక్క ప్రాముఖ్యత **అబ్రాము** (אַבְרָם, *'Abram*) అనగా "గొప్ప తండ్రి" అనబడే పేరును దేవుడు **అబ్రాహాముగా** మార్చెను. ఈ మాటపై పండితుల ఏకాభిప్రాయము లేకపోయినప్పటికీ, దేవుడు ఒక ఉద్దేశ్యమును అబ్రాహాము (אַבְרָהָם, *'Abraham*) అనగా אַב־הֲמוֹן (*'ab h$^{a}$mon*), **అనేక జనములకు తండ్రి**[7] అని అర్థమును ఇచ్చే మాటను ఇచ్చెను.

పురాతన పశ్చిమ ఆసియా సంస్కృతిలో, ఒక పేరు మార్చబడుట ప్రస్తుత కాలములో కన్నా చాలా ప్రాధాన్యతను కలిగివుండేది. ఈ రోజుల్లో ఒకరికి ఒక పేరు వారి పితరుల పేరునుబట్టి గాని, లేక ప్రస్తుత కాలములో ఒక గొప్ప వ్యక్తినిబట్టి గాని, లేక తల్లితండ్రులకు ఇష్టమైన పేర్లు కలుగియుందురు. పాత నిబంధన కాలములో పేర్లు చాలా ప్రాముఖ్యమైనవి. ఆ పేర్లు కొన్నిసార్లు తల్లితండ్రులకు ఆ బిడ్డను గూర్చిన ఆశలు, ఆశయాలను వ్యక్తపరచును, మరి కొన్ని పేర్లు ఆ వ్యక్తి యొక్క గమ్యమును చూపించును. ఒక వ్యక్తి యొక్క పేరులో మార్పు సహజముగా ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వములో వచ్చిన మార్పును కాని, భవిష్యత్తులో కలిగి ఉండే పాత్రను కాని తెలియజేసేవి.

**వచనము 6**. అబ్రాహాము యొక్క పేరును మార్చే విషయములో మాత్రం దేవుడు ఒక నిర్దేశమైన కారణమును కలిగియుండెను, అదేమనగా: అబ్రాహామును "అనేక జనములకు తండ్రిగా," **బహుగా ఫలించుటకును**, **మరియు దేశములు**, **రాజులు అతని** నుండి వచ్చుటకును, దేవుడు ఉద్దేశించెను.

"ఫలించుట" అను ఈ మాట "విస్తరించుట" అను మాటతో చాలాసార్లు ఉపయోగించబడును (17:2). దేవుడు మొట్టమొదటి మానవులకు ఇచ్చిన ఆజ్ఞ "ఫలించి అభివృద్ధి పొందండి" (1:28). ఇదే మాట మరలా నోవహునకును అతని కుమారులకునూ జలప్రళయం తరువాత మరలా పలుకబడెను (9:1,7). అదాము, నోవహుల వలె, అబ్రాహాము ప్రపంచ చరిత్రలో ఒక క్రొత్త శకమునకు ప్రారంభముగా నిలిచెను. పాపము ఈ లోకములో ప్రవేశించుట ద్వారా మానవులను దీవించాలనే దేవుని ప్రణాళిక చెల్లాచెదురాయెను. జలప్రళయం తరువాత, దుష్టత్వము నుండి కడుగబడిన లోకములో ఉన్న నోవాహు కుటుంబము యొక్క నీతి మరలా లయమైపోయెను. అబ్రాహాము కొరకు దేవుని వాగ్దానమైన "బహుగా ఫలించుట" అనునది దేవుని యొక్క అనుగ్రహ శక్తిని తెలియజేయును. కేవలము "రాజ్యములను" మరియు "రాజులను" ఆయనలో నుండి వచ్చుట అను విషయములో మాత్రమే కాక, అబ్రాహామును దేవుడు భూమిపై ఉన్న అన్ని కుటుంబములకు ఆశీర్వాదముగా ఉండుటకు నియమించెను (12:2, 3).

రాజులు నీలోనుండి వచ్చును అనే అబ్రాహామునకు ఇవ్వబడిన వాగ్దానము, "ఒక గొప్ప జనముగా నిన్ను చేయుదును" అన్న వాగ్దానము ద్వారా నిస్సందేహమైనదని గ్రహించవచ్చును (12:2), అంతేకాక స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక రాజ్యము తన నుండి వచ్చునని కుడా అర్థమిచ్చును. అబ్రాహాము ఒక రాజు కాకపోయినప్పటికిని అనేక రాజవంశాలకు మూల పురుషుడాయెను. ఆదికాండము ఈ వాగ్దానము యొక్క క్రమబద్ధమైన నెరవేర్పును బయలుపరచును, ఎట్లనగా ఎదోము యొక్క రాజులు (36:9–43) మరియు యూదా "రాజదండము" (49:10) అను మాట ద్వారా, రాబోవు పరిపాలకులను గూర్చి వ్రాయబడెను.

**వచనము 7**. తరువాత, దేవుడు తన **నిబంధనను** అబ్రాహాముతోను అతని వారసులతోను **స్థిరపరిచెదననియు, మరియు తరతరములకు దానిని నిత్యమైన నిబంధనగా చేయుదననియు** పునరుద్ఘాటించెను. మరొక ప్రాముఖ్యమైన నిబంధన లక్షణమేమనగా, యెహోవా వారికి సన్నిహితుడిగా నిత్యమైన దేవునిగా ఉండును. నోవాహుతో దేవుడు చేసిన నిబంధన, అనగా జీవులన్నింటికీ, సర్వశరీరులకు, తరువాతి తరములన్నిటికి చెందును (9:9–12, 15, 16), కాని అబ్రాహాముతో చేసిన నిబంధన తన భార్య అయిన శారా ద్వారా కలిగిన అతని **వారసులకు** మాత్రమే చెందును. ఆదికాండములో తెలియజేయబడిన రీతిగా, ఆ ఆశీర్వాదము ఇస్సాకు ద్వారాను, యాకోబు ద్వారాను వ్యాపించెను. అబ్రాహామునకు కెతూరా ద్వారాను, హాగారు ద్వారాను కలిగిన సంతానమును, ఏశావు యొక్క వారసులును దీని నుండి తప్పింపబడడిరి.

**వచనము 8**. దేవుడు తన వాగ్దానమును గూర్చిన మాటలలో, అబ్రాహాము తాత్కాలికముగా నివసించిన ప్రాంతములన్నియు, కనాను దేశమంతటినీ అతనికి ఇవ్వ గోరెను. ఆ బహుమానము **అతనికి మాత్రమే కాదుగాని తన వారసులందరికినీ, నిత్య స్వాస్థ్యముగా** ఇవ్వగోరెను. చివరిగా, మరలా దేవుడు అబ్రాహామునకును, అతని వారసులకును **మధ్య గల బంధమును గూర్చి తెలిపెను**. ఆయన వారి దేవునిగా ఉండాలనుకొనుచుండెను. "నిత్య నిబంధన" (17:7) మరియు "నిత్య సంపద"లను గూర్చిన తీర్మానములు ఎటువంటి షరతులులేనివిగాను, తిరుగులేనిదిగాను, మరియు యూదులను గూర్చిన వాగ్దానమే అనే తప్పుడు ఆలోచన కలదు. నిత్యము అనే మాటకు హెబ్రీ పదమేమనగా (עוֹלָם, *'olam*), అనగా కొన్నిసార్లు "కాలము" అని అర్థము. అనగా మూడు దినములంత[8] తక్కువ కాలము కావచ్చు లేక జీవితకాలమంతయు[9] కావచ్చు, లేక లెక్కించలేని సమయము అయ్యుండవచ్చు. నూతనన నిబంధనలో శరీర సంబంధమైన యూదులతో దేవుని సంబంధము ముగిసిపోయెను. దేవుని ప్రజలు ఈ దినమున ధర్మశాస్త్ర కాడి (మోషే ధర్మశాస్త్రము) క్రింద లేరు (రోమా. 6:14; 7:4, 6). క్రైస్తవులు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్త మరణము ద్వారా క్రొత్త

నిబంధనలో పాలుపొందుదురు, మరియు పాత నిబంధన ప్రభావము వారిపై లేదు (హెబ్రీ. 7:22–25, 8:6–13; 9:11–17; 10:9, 10). క్రైస్తవ విధానములో జాతి వివక్ష లేదు. సువార్త సర్వ లోకానికీ ఇవ్వబడెను. (మత్తయి 28:18–20; మార్కు 16:15, 16), మరియు ఎవరైతే యేసు ప్రభువని నమ్మి బాప్తిస్మము పొందెదరో, వారు కుడా "అబ్రాహాము సంతానముగాను, వాగ్దానములకు వారసులుగాను లెక్కింపబడుదురు" (గలతీ. 3:26, 27, 29).

## నిబంధన యొక్క సూచన: సున్నతి (17:9–14)

**[9]మరియు దేవుడు – నీవును, నీవుమాత్రమే గాక నీతరువాత వారి తరములలో నీ సంతతియు నానిబంధనను గైకొనవలెను. [10]నాకును నీకును నీ తరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా – మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను. [11]మీరు మీ గోప్యాంగచర్మమున సున్నతి పొందవలెను. అది నాకు నీకు మధ్యనున్న నిబంధనకు సూచనగా ఉండును. [12]ఎనిమిది దినముల వయస్సు గలవాడు, అనగా నీ యింట పుట్టినవాడైనను, నీ సంతానము కాని అన్యునియొద్ద కొనబడినవాడైనను, మీ తరములలో ప్రతి మగవాడు మీలో సున్నతి పొందవలెను. [13]నీ యింట పుట్టినవాడును నీ వెండితో కొనబడినవాడును, తప్పక సున్నతి పొందవలెను. అప్పుడు నా నిబంధన మీ శరీరమందు నిత్య నిబంధనగా ఉండును. [14]సున్నతి పొందిన మగవాడు, అనగా ఎవని గోప్యాంగచర్మమున సున్నతి చేయబడదో అట్టివాడు తన జనములలోనుండి కొట్టివేయబడును. వాడు నా నిబంధనను మీరియున్నాడని అబ్రాహాముతో చెప్పెను.**

**వచనము 9**. నీవును అను ఈ మాట నిబంధన బాధ్యతలోని రెండవ భాగమును సూచించును (17:4, 15). 17:1–8లో, **దేవుడు** "నేను చేసెదను" అను మాటను చాలాసార్లు వాడెను; కానీ ఇప్పుడు **అబ్రాహాము** ఈ సందర్భములో కర్త అయి ఉన్నాడు. దేవుడు తన నిబంధనను ప్రేమతోను, కృపతోను చేసినప్పటికీ మూలపురుషుల భాగము నుండి మరియు వారి వారసుల నుండి విధేయతను కోరెను; ఎందుకనగా సర్వోన్నతుడైన దేవునితో వారు సహవాసము కలిగియున్నారు. దేవుని యొక్క సాదారణమైన ఆజ్ఞ ఏమనగా తాను చేసిన [తన] నిబంధనను గైకొనవలెననునది; కాని ఈ ఆదేశమును గూర్చి ఆయన ఇంకా వివరములు ఇవ్వవలసి యున్నది.

**వచనములు 10, 11**. దేవుడైన యెహోవా అబ్రాహామునకు అతని వారసులకు ఇచ్చిన **నిబంధనను** మరలా పునరావృతం చేసెను. నిబంధన యొక్క ప్రాముఖ్యమైన ఆజ్ఞ ఏమనగా, అబ్రాహాము ఇంటనున్న **ప్రతి పురుషుడు తప్పక సున్నతి పొందవలెను**. శరీరమందు ఆచరించిన సున్నతి, సర్వోన్నతుడైన

దేవునికి, తమకు గల **నిబంధనకు గుర్తుగా** ఉండును. రాబోవు దినములలో వారసులందరూ ఈ సున్నతిని తమ శరీరములపై ఒక గుర్తుగా కలిగి యుండవలెను.

సున్నతి ఆచారము యొక్క ప్రారంభము మనకు తెలియదు, కాని సుమారు క్రీ.పూ. 300 సంవత్సరములకు[10] సంబంధించిన సిరియా యోధులు సున్నతి ఆచరమును పాటించేవారని పురాతత్వ పరిశోధనలలో వెల్లడి అయినది. ఐగుప్తీయులు క్రీ.పూ. 23వ శతాబ్దములో 120 మంది పురుషులకు[11] సున్నతి చేయడం ఒక ఆచారముగా పాటించేవారు. కొందరు కనానీయులు మరియు అరబ్బులు కూడా ఈ సున్నతి ఆచారమును పాటించేవారు (యిర్మీయా 9:25, 26), మెసొపొతమియ ప్రజలు, ఫిలిష్తీయులు కూడా ఈ ఆచరమును పాటించిరి (న్యాయా. 15:18; 1 సమూ. 17:26, 36). మరికొన్ని ఆధారాలు తెలియజేయు సమాచారమేమనగా, కొందరు సున్నతి, దెయ్యాలు వెళ్లగొట్టుటకు, మరికొందరు ఒకరు యవ్వన ప్రాయములో ప్రవేశించినపుడు కాని, వివాహ సిద్ధపాటు కొరకు కాని చేయుచుండేవారు.[12]

అబ్రాహామునకు, అతనికి కలిగిన సమస్తమునకు ఇది ఒక మతసంబంధమైన గుర్తుగా యెహోవా దేవునితో ఆత్మీయ సహవాసమునకు ప్రధానమాయెను. మిగిలిన చుట్టునున్న దేశాల ప్రజలు కూడా ఈ ఆచారమును పాటించిరి. పురుషుల మర్మాంగము వస్త్రముతో కప్పబడినందున, బయటివారికి దీనిని గూర్చి తెలియదు. దేవుడు అంతవరకు ఇచ్చిన ప్రతి గుర్తు కుడా అందరికి బహిరంగమైనది, ఆకాశములో జ్యోతులు (1:14), కయీను యొక్క ముద్ర (4:15) మరియు ఆకాశములో ధనుస్సు (9:8–17). సున్నతి ఒక ప్రత్యేకమైన గుర్తుగా సున్నతి పొందిన వానికి లాభదాయకముగా తప్పనిసరిగా ఆచరించవలెనని దేవుడు ఆజ్ఞాపించెను. ప్రతి సమయమందు ఈ సున్నతి గుర్తును చూచిన ప్రతిసారీ తాము దేవుని నిబంధనా జనాంగమని ప్రజలు తెలుసుకొందురు. తాము దేవుడైన యెహోవా చేత ప్రత్యేకించబడి, పిలువబడి, ఆశీర్వదింపబడి, దైవిక గమ్యమును కలిగిన వారమని ఈ సున్నతి ద్వారా తెలుసుకొందురు.

**వచనములు 12, 13**. సున్నతికి నియమించిన సూచనల ప్రకారం **ప్రతి మగ శిశువు తన ఎనిమిదవ రోజున** దానిని పొందవలెను (21:4 చూడండి). **అబ్రాహాము ఇంటిలో పుట్టిన** ప్రతి మగ శిశువు అనగా వారు స్వతంత్రులైనా లేక దాస్య కుమారులైన ఈ ఆదేశం క్రిందకు చేర్చబడ్డారు. అబ్రాహాము యొక్క వారసులేవరైనా **పరదేశి** అయిన దాసుని కొనినయెడల, కొనిన వెంటనే ఆ దాసునికి **సున్నతి చేయవలెను**, తద్వారా ఆ దాసుడు ఇంటిలో ఒకనిగా పరిగణించబడును. ఈ సున్నతి నిబంధన ఒక శాశ్వతమైన నిబంధన (17:8 వివరణ చూడండి).

**వచనము 14**. ఈ నిబంధన యొక్క ప్రాముఖ్యతను గూర్చి దేవుడైన

యెహోవా, ఒక ఇంటిలో **సున్నతిలేని పురుషుడు** ఉంటే అతడు ఆ నిబంధనను ఉల్లంఘించినవాడు అగుననెను. ఈ సున్నతి ఆచారమునకు ఎవరైనా అడ్డు చెప్పినయెడల **వాడు తన జనులలోనుండి కొట్టివేయబడును**. కొందరి పండితుల అభిప్రాయ ప్రకారము "కొట్టివేయబడుట" (כָּרַת, *karath*) అను మాటకు సమాజము నుండి వేరుచేయబడుట అని అర్ధము. కాని ఒక పరదేశి అయిన దాసుడు అప్పటికే తన ప్రజల నుండి వేరుచేయబడెను. "కొట్టివేయబడుట" అనగా మరణశిక్ష అని కుడా అర్ధమునిచ్చును, అది మనుష్యుల ద్వారా గాని లేక దేవుని ద్వారా గాని జరుగవచ్చును (లేవీ. 18:29; 19:8; 20:3, 5, 6, 17, 18; 1 సమూ. 28:9; 1 రాజులు 11:16). ఈ మాటకు ఆధారమైన *karath* అను మాట మరణ శిక్షను గూర్చి వాడబడిన మాటలతో కనబడును (నిర్గమ. 31:14; లేవీ. 20:2–5; 23:29, 30; యెహెజ్కేలు 14:8, 9). దీనిని బట్టి హెబ్రీ కుటుంబములో ఉన్న ప్రతి పురుషుడు ఈ నిబంధనను గూర్చిన ప్రాముఖ్యతను నేర్చుకొనవలెను, ఇది చాలా అవసరము. జీవ మరణములకు కారణమైన సున్నతి ఆచారము నిజమైన దేవునితో ఉన్న సంబంధమును గౌరవించుటకు శరీరమునందు ఒక గుర్తుగా ఉండును.

## శారయికి ఒక క్రొత్త పేరు మరియు ఇస్సాకును గూర్చిన వాగ్దానము (17:15–22)

**15మరియు దేవుడు – నీ భార్యయైన శారయి పేరు శారయి అనవద్దు;
ఏలయనగా ఆమె పేరు శారా. 16నేనామెను ఆశీర్వదించి ఆమెవలన నీకు కుమారుని
కలుగజేసెదను; నేనామెను ఆశీర్వదించెదను; ఆమె జనములకు తల్లియై
యుండును; జనముల రాజులు ఆమెవలన కలుగుదురని అబ్రాహాముతో చెప్పెను.
17అప్పుడు అబ్రాహాము సాగిలపడి నవ్వి –నూరేండ్లవానికి సంతానము కలుగునా?
తొంబది యేండ్ల శారా కనునా? అని మనస్సులో అనుకొనెను. 18అబ్రాహాము –
ఇష్మాయేలు నీ సన్నిధిని బ్రదుకననుగ్రహించుము అని దేవునితో చెప్పగా 19దేవుడు
నీ భార్యయైన శారా నిశ్చయముగా నీకు కుమారుని కనును; నీవతనికి ఇస్సాకు
అను పేరు పెట్టుదువు; అతని తరువాత అతని సంతానముకొరకు నిత్యనిబంధనగా
నా నిబంధనను స్థిరపరచెదను. 20ఇష్మాయేలునుగూర్చి నీవు చేసిన మనవి నేను
వింటిని. ఇదిగో నేనతనిని ఆశీర్వదించి అతనికి సంతానాభివృద్ధి కలుగజేసి
అత్యధికముగా అతని విస్తరింపజేసెదన; అతడు పండ్రెండు మంది రాజులను
కనును; అతనిని గొప్ప జనముగా చేసెదను; 21అయితే వచ్చు సంవత్సరము ఈ
కాలమందు శారా నీకు కనబోవు ఇస్సాకుతో నా నిబంధనను స్థిరపరచెదనని
చెప్పెను. 22దేవుడు అబ్రాహాముతో మాటలాడుట చాలించిన తరువాత అతని**

**యొద్దనుండి పరమునకు వెళ్ళెను.**

ఈ అధ్యాయమునకు ముందు, దేవుడు అబ్రాహామునకు కుమారుని గూర్చిన వాగ్దానము ఇచ్చెను; కాని శారాను తల్లివగుదువనే ఎటువంటి సూచనా ఇవ్వలేదు. ఇందునుబట్టి ఆమె తన దాసీ అయిన హాగారు ద్వారా పుట్టిన సంతానమునకు తాను తల్లిగా ఉండుటయే దేవుని వాగ్దానమనుకొనెను. దేవుడైన యెహోవా ఈ ఆలోచనను 16వ అధ్యాయములో రద్దుపరుస్తూ, ఆశీర్వాదమును గూర్చిన వాగ్దానమును శారాకు కూడా తెలియజేసెను.

**వచనములు 15, 16**. **శారాయి** కొరకు అను ఈ మాట నిబంధనలోని మూడవ భాగమును చూపించును (17:4, 9 చూడండి). శారాను దీవించి ఆమె ద్వారా అబ్రాహామునకు **ఒక కుమారుని** అనుగ్రహించుటను బట్టి దేవుని ప్రత్యక్షత దేవుని నిబంధనకు ఒక క్రొత్త గుర్తింపు తెచ్చెను. మొదటిగా, దేవుడు మూలపురుషునితో తన భార్యకు ఒక క్రొత్త పేరు కలిగి ఉండాలని తెలియజేసెను. అతడు ఆమెను ఇక శారాయి అని పిలువకూడదు; **శారా అనునది ఆమె పేరు**. అబ్రాహాము పేరును మార్చినప్పుడు దేవుడు దానికి గల కారణమును తెలియజేసిన రీతిగా, శారా పేరును గూర్చి తెలియచేయలేదు. శారా అనునది 'శారాయి'కి బదులుగా వాడిన మరొక పదము మాత్రమే, దాని అర్థము "రాజకుమారి". ఈ క్రొత్త పేరు ఆశీర్వాదములో ఉన్న "రాజులను" తెలియజేయుచున్నది. క్రొత్త పేరు అనునది అశీర్వాదములలో తెలపబడిన "రాజులు" అను మాటకు సంబంధించినదైయుంటుంది. దేవుని వాగ్దానమేమనగా **ఆమె జనములకు తల్లియగును** మరియు **తన ద్వారా పుట్టబోవు రాజులను ముందుగా** తెలియపరుచుచున్నది.

**వచనము 17**. ఈ మాటలు వినిన తరువాత **అబ్రాహాము సాగిలపడి నవ్వి అవిశ్వాసముతో**, ఇది అసాధ్యమనుకొనెను. అతడును, తన భార్య పిల్లలను పెంచే వయస్సును మించిన ప్రాయములో ఉన్నారని అబ్రాహామునకు తెలుసు. అందునుబట్టి అబ్రాహాము, **వంద సంవత్సరముల వయస్సులో ఒక వ్యక్తి ఎలాగు తండ్రి కాగలడు** అనియు, తొంబై సంవత్సరముల వయస్సు గల తన భార్య ఎలాగు తన బిడ్డకు జన్మ ఇవ్వగలదు అనియు దేవుని ప్రశ్నించెను.

**వచనము 18. ఇష్మాయేలును నీ సన్నిధిని బ్రతుకనిమ్ము** అని అబ్రాహాము దేవుని వేడుకొనెను. అబ్రాహాము దేవునితో, "ఇన్ని సంవత్సరములు ఎదురుచూచిన తరువాత, నా సమస్యకు పరిష్కారముగా ఇష్మాయేలును నీ వాగ్దాన నెరవేర్పుగాను, నిన్ను సేవించువానిగాను అనుమతించవా" అని మొఱ్ఱపెట్టెను.

**వచనము 19**. అబ్రాహాము యొక్క మొఱ్ఱకు బదులుగా దేవుడు, ధృడమైన మరియు ఖచ్చితమైన గద్దింపును జవాబుగా ఇచ్చెను: **లేదు, కాని** (אֲבָל,

*ʼabal*).[13] దేవుడు అబ్రాహాము అడిగిన ప్రార్థనను త్రోసిపుచ్చి 17:16లో సెలవిచ్చిన **శారా ద్వారా ఒక కుమారుడు కలుగును** అను మాట మరలా జ్ఞాపకము చేసెను. ఈ మాటను బలపరుచుటకు దేవుడు పుట్టబోవు బిడ్డకు ఇస్సాకు (יִצְחָק, *Yitschaq*) అని పేరు పెట్టమనెను, అది ఒక పద ప్రయోగము "మరియు [అతడు] 17:17లో (וַיִּצְחָק, *wayyitschaq*) నవ్వెను. వాగ్దాన పుత్రుడు తన పుట్టుకను గూర్చి తన తండ్రి యొక్క అవిశ్వాసపు నవ్వును బట్టి ఆ పేరు పెట్టబడును (18:12; 21:3, 6). ప్రారంభములో దేవుని **నిత్య నిబంధన** అబ్రాహాముకు **అతని వారసులకు** మాత్రమే చెందియుండెను (17:7); కాని ఇప్పుడు ఇస్సాకునకును అతని తరువాత వారసులకును కుడా అది విస్తరించెను.

**వచనము 20**. దేవుడు **ఇష్మాయేలును** గూర్చిన అబ్రాహాము యొక్క మొర్రను విని, జవాబుగా, **నీ మొఱ్ఱను నేను వింటిని** అని పలికెను. ఇష్మాయేలు అను మాటకు "దేవుడు వినును" అని అర్థము (16:11 వివరణ చూడుము). నిరాశతో ఉన్న తండ్రియైన అబ్రాహామును దేవుడు ధైర్యపరుస్తూ, హాగారు ద్వారా పుట్టిన ఇష్మాయేలు వాగ్దాన పుత్రునిగా అంగీకరింపక పోయినప్పటికి భవిష్యత్తు ఆశీర్వాదములలో పాలివాడని పలికెను. ఇష్మాయేలును దీవించి అతని సంతానమును విస్తరింపచేసెదననియు, అతని ద్వారా 12 రాజులు పుట్టెదరనియు (పన్నెండు గోత్రములను తెలుపుతూ; 25:12–18 చూడండి ) మరియు అతనిని గొప్ప జనముగా చేసెదననియు దేవుడు మాట ఇచ్చెను. ఈ వాగ్దానము హాగరుకు గతంలో చేసిన వాగ్దాన వాస్తవికతను తెలియజేయును (16:11, 12).

**వచనము 21**. ఇస్సాకును గూర్చిన దేవుని యొక్క వాగ్దానము అతడు పుట్టక ముందే తెలియజేయబడెను, కాని ఇష్మాయేలును గూర్చి అతడు పుట్టిన తరువాత ఇవ్వబడెను (17:20). అబ్రాహాము యొక్క ఇద్దరు కుమారుల యొక్క దీవెనలు ప్రత్యేకమైనవి. అంతే కాకుండా, ఈ క్రియావిశేషణము కేవలం అబ్రాహాము ఇద్దరు కుమారుల మధ్య బేధమును మరియు **వారివారి ఆశీర్వాదములను** అందిస్తుంది. 17:21 యొక్క ఆరంభంలో, నా నిబంధన అను మాట ఇస్సాకు మరియు ఇష్మాయేలు యొక్క వాగ్దానాలలో తేడాను చూపుతుంది. **శారా వచ్చే ఏడాది ఈ సమయమునకు** తల్లి అగును అనే మాట ద్వారా దేవుడు తన వాగ్దానమును రూఢిపరచెను.

**వచనము 22**. ఈ వివరణ ద్వారా, ఈ సభ ముగిసెను. దేవుడు అతని యొద్దనుండి పరమునకు వెళ్ళెను అను మాటను బట్టి ఇప్పుడు **దేవుని యొక్క స్పష్టమైన ప్రత్యక్షత** ఇక్కడ మనకు అగుపడును.

## నిబంధనా ముద్ర: అబ్రాహాము యొక్క ఇంటివారి సున్నతి

## (17:23–27)

**[23]అప్పుడు అబ్రాహాము తన కుమారుడైన ఇష్మాయేలును, తన యింట పుట్టిన వారందరిని, తన వెండితో కొనబడిన వారందరిని, అబ్రాహాము ఇంటి మనుష్యులలో ప్రతివానిని పట్టుకొని దేవుడు తనతో చెప్పిన ప్రకారము ఆ దినమందే వారి వారి గోప్యాంగచర్మమున సున్నతి చేసెను. [24]అబ్రాహాము గోప్యాంగచర్మము సున్నతి చేయబడినప్పుడు అతడు తొంబది తొమ్మిది యేండ్లవాడు. [25]అతని కుమారుడైన ఇష్మాయేలు గోప్యాంగచర్మము సున్నతి చేయబడినప్పుడు అతడు పదమూడేండ్లవాడు. [26]ఒక్కదినమందే అబ్రాహామును అతని కుమారుడైన ఇష్మాయేలును సున్నతి పొందిరి. [27]అతని యింట పుట్టినవారును అన్యునియొద్ద వెండితో కొనబడినవారును అతని యింటిలోని పురుషులందరును అతనితో కుడా సున్నతి పొందిరి.**

**వచనములు 23–25**. సున్నతి నిబంధన కధనము తదుపరి దృశ్యము దేవుని యొక్క ఆజ్ఞకు అబ్రాహాము యొక్క స్పందనకు సంబంధించినది. తాను ఒక సంవత్సరము లోపు శారా ద్వారా కుమారుని పొందునను ప్రభువు యొక్క వాగ్దానము ద్వారా తన విశ్వాసము బలపరచబడినది. మానవ దృక్కోణము నుండి ఊహించని విధముగా, అసాధ్యం అనిపించే కార్యమును, **తాను అదే రోజున** (17:26 చూడండి) తన ఇంటివారిలో పురుషులందరికీ సున్నతి చేయుట ప్రారంభించెను. తొంబై తొమ్మిది సంవత్సరముల వయస్సు గలవాడైనప్పటికీ **అబ్రాహాము** సాధ్యమైనంత త్వరగా దైవిక ఆదేశాలను నిర్వహించాడు. అబ్రాహాము కుటుంబములోని సున్నతిని హాగారు కుమారుడైన ఇష్మాయేలు కూడా పొందియున్నాడు. ఆ బాలుడు అప్పటికి పదమూడు సంవత్సరముల వయస్సు గలవాడు.

**వచనములు 26, 27**. బైబిలు విశ్వాసమునకు సంబంధిత విధేయత లేకుండా, మానసిక నిబద్ధతతో చూచుటకు దేవుడు ఎన్నడూ ఉద్దేశించలేదు. ప్రభువు ఆజ్ఞాపించినవి వెంటనే నిర్వహించబడవలెను, మరియు **అబ్రాహాము** పాటించెను. **అది అదే రోజున**, తన **కుమారుడు ఇష్మాయేలు**, **మరియు తన ఇంటివారందరు సున్నతి పొందిరి**. అయితే, మూలపురుషుడు సున్నతి పొందుట ద్వారా రక్షణను సంపాదించాలని ప్రయత్నించుట లేదు. దీనికి భిన్నంగా, తన విశ్వాసము మరియు విధేయత సన్నగిల్లి నీరుగారినప్పుడెల్లా, దేవుని కృప అబ్రాహాము కధలో ఎల్లప్పుడూ ఉంటూనే ఉంది. అయితే, దేవునితో సంబంధమును కాపాడుకొనుటకు "సున్నతి" యొక్క పూర్తి అవసరం ఇప్పటికే తెలపబడింది. తన శరీరమందు ఈ గుర్తు ఉంచుకోని అబ్రాహాము వారసులు లేదా

ఇంటివారు ఎవరైనా దేవుని యొక్క జనులలోనుండి కొట్టివేయబడుదురు – “వాడు నా నిబంధన మీరియు న్నాడని” దేవుడు చెప్పెను (17:14).

## అన్వయము

### మన విశ్వాసమును వృద్ధిపరచుట (అధ్యాయము 17)

దేవుడు అబ్రాహాముతో ఒక నిబంధనను స్థాపించెను మరియు దానిని 15వ అధ్యాయములో ఒక ఆశక్తికరమైన చర్య ద్వారా దానికి ముద్ర వేసెను; అయితే, వాగ్దాన పుత్రుడు జన్మింపక ముందు కొన్ని వివరములు మాత్రము పూర్తి కాకుండా మిగిలియున్నవి. అబ్రాహాము మరియు తన వారసులతో దేవుని యొక్క స్థిరమైన నిబద్ధత ద్వారా బలి అర్పణలు నిబంధనను ఏర్పరిచాయి, కాని ఇది మరి ఎవ్వరికీ తెలియని రహస్యమైన విషయం. అంతేగాక, అబ్రాహాము తన వంతు కొంత కార్యము చేయవలసియున్నది; దేవుడు నిబంధనను ఆరంభించి స్థిరపరచుటకు చిత్రాత్మకంగా జంతువుల యొక్క కళేబరముల మధ్య నడుచుచుండగా అబ్రాహాము కేవలం ఆ బలులను స్థిరపరచి గమనించవలసియుంది. నిజానికి, దేవుడు తన నిబంధన భాగస్వామికి ఏవిధమైన ఆజ్ఞలు లేదా బాధ్యతలు నెరవేర్చుటకు ఆదేశించలేదు.

దైవాజ్ఞ అబ్రాహాము మరియు తన కుటుంబము యొక్క భవిష్యత్ తరాలు అంతటా కొనసాగుతుందని అతడు విధేయతతో బహిరంగముగా స్పందించవలసిన సమయం వచ్చింది. 15వ అధ్యాయంలో దైవ దర్శనము (థియోఫెని) వ్రాయబడి కనీసం పదమూడు సంవత్సరాలు గడిచాయి, మరియు దేవుడు అబ్రాహాము యొక్క వేదాంత అవగాహనను విస్తరింపజేయవలసియున్నది. ఆయన అబ్రాహాముకు తన యొక్క దైవిక స్వభావమును గూర్చి కొంత జ్ఞానము కలిగి ఉండాలని అనుకొనెను. దేవుడు కూడ తన ప్రణాళికలో అతని పాత్రకు సంబంధించిన పితరుల యొక్క అవగాహనను పెంచాలని కోరుకొనెను. ఈ క్రమములో, దైవిక కృప ద్వారా, ఆయన అబ్రాహామును గూర్చి మరియు అతని వారసులు ఏమవుతారు, మరియు వారు గమ్యం చేరుకొనేందుకు వారేమి చెయ్యాలో అను దానిని గూర్చి మరింత వివరించెను.

*దేవుడు మనకు కావలసినది దయచేయును* (17:1–8). అబ్రాహాము యొక్క నిబంధనను దేవుడు పునరుద్ధరించెను మరియు విస్తరింపజేసెను. ఆయన దీనిని అనేక విధములుగా చేసెను.

1. దేవుడు తన క్రొత్త పేరును బయలుపరచుట ద్వారా అబ్రాహాముకు తన దైవిక స్వభావమును గూర్చి గొప్ప జ్ఞానమునిచ్చెను: *’El Shadday,* అనగా “సర్వశక్తి గల దేవుడు” (17:1). “పేరులో ఏముంది? మనము గులాబీని ఏ ఇతర

పేరు పెట్టి పిలిచినా దాని సువాసన దానికి ఉంటుంది,"[14] అని నేడు చాలా మంది వంకరగా అనుకొనుచున్నారు. అయితే, బైబిలు కాలములో, పేర్లు చాలా ప్రాముఖ్యమైనవి; జనులు వారి పూర్వీకుల పేర్లు, వారి సొంత పేర్లు, వారి పిల్లల పేర్లు, మరియు ప్రత్యేకించి వారి దేవుళ్ల పేర్ల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొనెడివారు.

ఈ థియోఫెని సమయానికి, అబ్రాహాము తొంబైతొమ్మిది యేండ్ల వయస్సు గలవాడు (17:1); దేవుడు ఊరును విడచి కనానుకు వెళ్లమని అతనితో చెప్పి అరవై లేదా డెబ్బై యేండ్లు గడిచియుండవచ్చు. ప్రభువు పురాతన మెసొపొతమియ విగ్రహారాధనా సంస్కృతి నుండి బయటకు పిలిచి, తాను ఒకే ఒక్క నిజమైన దేవుడనని తనకుతానుగా అబ్రాహాముకు కనుపరచుకొనెను. కాలక్రమేణా, ప్రభువు తాను "యెహోవా"గా మరియు "సర్వోన్నతుడైన దేవుని"గా తనను తాను వెల్లడించుకొనెను (14:22).

నిజానికి తన పిలుపు తరువాత చాలా సంవత్సరాలు గడిచిపోయాయి మరియు దేవుని యొక్క వాగ్దానాలలో అతి ప్రాముఖ్యమైన భాగాలు నెరవేరకుండా మిగిలిపోయాయి, అబ్రాహాము యొక్క విశ్వాసము ఊగుతూ ఉండవచ్చు. ఆకాశ నక్షత్రముల వంటి సంతానమెక్కడ? దేవుడతనికి వాగ్దానము చేసిన ఆ గొప్ప దేశపు జనము ఎక్కడ? దేవుడతనికి ఇచ్చిన కనాను దేశపు యాజమాన్యం అను దేవుని ప్రతిజ్ఞ ఎలా హామీగా తీసుకొంటాడు? వీటికి సంబంధించి తనకు ఏవిధమైన ఆధారము లేదు. తాను భూమి మీదనున్న సమస్త వంశములకు ఎలా అశీర్వాదముగా ఉండునో అను దానిని కుడా అర్థముకాలేదు. ఆ మూలపురుషునికి అవసరమైనది దేవునిమీద గొప్ప అవగాహన. అందువలన, యెహోవా తనను తాను *'El Shadday* గా కనుపరచుకొనెను, సర్వశక్తిమంతుడు, వాగ్దానం చేసిన వాటినన్నిటినీ పూర్తిగా నెరవేర్చగల సమర్థుడు.

మొదటి శతాబ్దపు పాలస్తీనాలో, యూదులు తండ్రి అబ్రాహాము సారూప్యత కొంత కలిగియున్న స్థితిలో ఉన్నారు. వారు అరవై లేదా డెబ్బై సంవత్సరాలు కాదు, వాగ్దానపు మెస్సీయ (అభిషేకింపబడిన రాజు) కొరకు కొన్ని శతాబ్దాలు వారు వేచియున్నారు. ఆయన రోమీయుల కీలుబొమ్మ పాలకులు, హేరోధులను పారదోలి, మరియు వాగ్దాన దేశములో యెహోవా యొక్క సర్వాధికారమును ఏర్పాటు చేయునని నమ్మారు. దావీదు రాజు కాలములో వలె, ఈ మెస్సీయ తన ప్రజలను పాలించును అని భావించిరి (యిర్మీయా 23:5, 6; 33:14–16; యెహెజ్కేలు 34:23–27). ఈ ప్రవచనాలు యూదులు ఊహించిన విధముగా ఫలవంతము కాలేదు. సమయం తరువాత సమయం మరలా మనుష్యులు లేచెడివారు; కొందరిని రక్షకుడైన మెస్సీయగా భావించెడివారు, కాని ఈ కలల వలన వారికేమీ రాలేదు వారి ఉద్యమాలు అన్య పాలకులచే అణచివేయబడినాయి (మత్తయి 24:5, 24–26; అపొ. 5:35–39; 21:38).

ఇది పాక్షికముగా యోసేపుకు చెప్పబడిన మరియ యొక్క బిడ్డకు పెట్టు, “యేసు” అను పేరు యొక్క ప్రాముఖ్యతను తెలుపుతుంది. మత్తయి యొక్క వివరణ ప్రకారము, మరియ గర్భవతి అని తెలిసి యోసేపు ఆమెను రహస్యముగా విడనాడనుద్దేశించినప్పుడు, పరిశుద్ధాత్మ వలన ఆమె గర్భము దాల్చినది అని దూత తెలిపెను. ఆ బిడ్డకు “యేసు” (Ἰησοῦς, *Iēsous*) అని పేరు పెట్టవలెనని దూత యోసేపునకు చెప్పెను, ఎందుకంటే, “తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును” (మత్తయి 1:21). “యేసు” “యెహోషువా” (יְהוֹשֻׁעַ, *Y*$^{e}$*hoshua*‘), అను హెబ్రీ పేరునకు గ్రీకు రూపముగా ఉన్నది, “ప్రభువు [యెహోవా] రక్షకుడు” అని అర్థము. ఒకవేల, అది యేసు తీసుకొనివచ్చు రాజకీయ లేదా సైనిక విమోచన అయి ఉండకపోవచ్చు, కాని యెహోవా అనుగ్రహించు పాప విమోచన.

2. దేవుడు కుడా తన నిబంధన విస్తరించి ఆయన “ముందు నడచుచు” “నిందారహితునిగా” ఉండమని అబ్రాహాముతో సవాలు చేసెను (17:1). సత్యమునకు ఆధారముగా ప్రభువు “సర్వోన్నతుడైన దేవుడు,” “సర్వశక్తి” గలవాడు, అతడు మాత్రం హృదయపూర్వక నిబద్ధతతో మరియు పరిపూర్ణ సమగ్రతతో నివసించాలి. దైవిక వాగ్దానాలు నెరవేరకుండా కాలము గడిచిపోవుట మూలపురుషునికి నిరుత్సాహకరముగా ఉండిఉండవచ్చు. ప్రభువునకు తన హృదయమును మరియు జీవితమును మరలా సమర్పించుకొనుటకు అతని విశ్వాసమునకు పునరుద్ధరణ అవసరమైనది.

3. వాగ్దానపు వెలుగులో, అతడు “అనేక జనములకు తండ్రిగా” మరియు అతనిలోనుండి “రాజులు” “వచ్చును” అని సూచిస్తూ, దేవుడు అబ్రాము యొక్క పేరును “అబ్రాహాము”గా మార్చెను (17:4–6).

4. తన వారసులు “నిత్య స్వాస్థ్యముగా, కనాను దేశమంతటిని” పొందుకొనెదరను వాగ్దానమును దేవుడు పునరావృతం చేసెను (17:7, 8). కొన్ని వాగ్దానాలు పునరుద్ధరించడము మరియు వాటికి కొన్ని జోడించడం ద్వారా, ఒక మానవ కోణం నుండి చూసే దానికన్నా భవిష్యత్తులో విస్తారమైన అవధులు చేరుకొనేందుకు దేవుడు అబ్రాహాము యొక్క విశ్వాసమును మరియు దర్శనమును విస్తరింపజేయ ప్రయత్నిస్తున్నాడు. అతడు ఇంకా ఈ దైవ దీవెనలు అనుభవించలేదు, అయితే దేవుడు విఫలమయ్యాడు లేదా వాటిని ఇచ్చుటకు చేతకాని వాడు అని అర్థము కాదు. ఈ ముసలివాడైన దైవిక మనిషి ప్రభువు ఎల్లప్పుడూ తన వాగ్దానాలను తీరుస్తాడని మరియు “సర్వశక్తి గల దేవుని”కి (*’El Shadday*) అసాధ్యమైనది ఏమీ లేదని నేర్చుకొనవలసి వచ్చింది (18:10–14 చూడండి). అతడు తన జీవితకాలములో చూడని కొన్ని వాగ్దానాల యొక్క అంతిమ నెరవేర్పు కొరకు ప్రభువును విశ్వసించి మరియు సహనమును కలిగి యుండవలెను.

ప్రారంభ క్రైస్తవులు మరియు ఆ సమయం నుండి ఉన్న ప్రతి తరమూ అబ్రాహాము తరహాలో గల పరిస్థితి పోలిన స్థితిని కలిగి యున్నారు. దేవుడు మూలపురుషుని రక్షించెను (15:6; రోమా. 4:1–5) మరియు అతని విస్తారముగా ఆశీర్వదించెను. ఈ దీవెనలు ఇస్సాకు పుట్టక మరియు ఇతర దైవిక వాగ్దానాలు నెరవేరక ముందు సుధీర్ఘ కాలములో తనకు ఇవ్వబడినవి. అదే విధముగా, క్రీస్తులో ఉన్న మనము అబ్రాహాము యొక్క ఆత్మీయ వారసులుగా ఇప్పటికే ఘనంగా ఆయన ద్వారా ఆశీర్వదించబడ్డాము (గలతీ. 3:26–29; ఎఫెసీ. 1:3). ప్రభువు ద్వారా, మనము "ఆత్మ యొక్క ప్రథమ ఫలము" పొందితిమి; ఇంకా, ఒక నాశనమైన లోకములో, మనము "దత్తపుత్రత్వము కొరకు, దేహము యొక్క విమోచన కొరకు మనలో మనము మూలుగుచున్నాము" (రోమా. 8:23).

యేసు "జీవమును మరియు అక్షయతను సువార్తవలన వెలుగులోకి తెచ్చెను" (2 తిమోతి. 1:10). వాగ్దానాల యొక్క నెరవేర్పు భవిష్యత్తులో అయినప్పటికీ, ఆయనలో, ఇప్పుడు నిత్యజీవము యొక్క రుచిని కలిగియున్నాము (యోహాను 3:36; 5:24; హెబ్రీ. 6:4, 5). మనము ఇప్పటికే రక్షించబడి యున్నాము (1 కొరింథీ. 15:1, 2), కాని, క్రీస్తు తిరిగి వచ్చేంతవరకు మనము రక్షణను ఆస్వాదించలేము (రోమా. 13:11). ఆ సమయంలో, ఆయన మనలను ఆయన యొద్దకు సేకరించి మరియు ఆ గొప్ప రాజ్యములోనికి కొనిపోవును (యోహాను 5:28, 29; 1 కొరింథీ. 15:22–26, 52–58; 1 థెస్స. 4:13–18). వేదాంతపరంగా, దైవ ఆశీర్వాదము యొక్క అనుభవమును "ఇప్పటికే మరియు ఇంకా" అని పిలువబడతాయి. దేవుని యొక్క వాగ్దానాలన్ని మన భౌతిక జీవిత కాలములో నెరవేరినా నెరవేరకపోయినా, అబ్రాహాము వలె మనము విశ్వాసముతో దేవుని "ముందు నడుచుచు" "నిందారహితులుగా" ఉండవలెను (17:1).

దేవుడు మనలను ప్రత్యేకపరచెను (17:9–14). దేవుడు నిబంధనకు చిహ్నాముగా సున్నతిని ఇచ్చెను. ఇది సంతాన ఉత్పత్తి చేయు అవయవము మీద చేయబడునది ఎందుకంటే అబ్రాహామును మరియు తన వారసులను నిబంధన ప్రత్యేకపరచును. మూలపురుషుని యొక్క కుటుంబములో పురుష సభ్యులందరి జననాంగము యొక్క ముందు భాగం మనిషి యొక్క వయస్సు సంబంధం లేకుండా తొలగించాలి. మగ పిల్లలకు, పుట్టిన తరువాత ఎనిమిదవ రోజు ఈ విధానం నిర్వహించబడుతుంది (17:9–12). అబ్రాహాము యొక్క ఇంట్లో సేవకులందరూ కూడ సున్నతి చేయబడాలి, వారు బానిసలైనా లేక స్వతంత్రులైనా (17:12, 13). ఈ నిబంధన చిహ్నాము అబ్రాహాము యొక్క దేవునిలో విశ్వాసము మరియు భక్తిని పంచుకున్నవారందరికీ మరియు వాగ్దాన దీవెనలలో పాలుపంచుకున్న తన తక్షణ మరియు గొప్ప గృహమునకు అన్వయింపబడుతుంది.

అదనంగా, ఈ ఆచారం ప్రభువు యొక్క ప్రజలకు హృదయ సున్నతి అనే ఒక అర్థాన్ని ఇచ్చేదిగా కొనసాగింది (ద్వితీ. 10:16; 30:6; యిర్మీయా 4:4). దేవుని మీద భక్తి అనివార్యంగా కల్మషాలు, అనైతికత మరియు బహుదేవతారాధన నుండి దూరంగా వేరగుట. ఈ విషయంలో తిరుగుబాటు అవిధేయతలను సహించేది లేదు; ఈ నిబంధన చిహ్నముకు ప్రాముఖ్యత ఇవ్వని వారు దేవుని ప్రజలనుండి వేరుపరచబడతారు (17:14).

వాస్తవముగా దేవుడు దానిని గురుతుగా స్థాపించక ముందే పురాతన ప్రపంచములో ఇతర జాతి సమూహాలు కూడ ఈ సున్నతిని చిహ్నముగా సాధన చేసినప్పటికీ అబ్రాహాము యొక్క కుటుంబములో దీని ప్రాముఖ్యత తగ్గలేదు. యేసు తన శరీరమును మరియు రక్తమును సూచించకముందే మొదటి శతాబ్దంలో ఇతర ప్రజలు రొట్టె మరియు ద్రాక్షారసమునకు సాంకేతిక అర్థాన్ని చూచిరి (మత్తయి 26:26–28). అదేవిధంగా, బాప్తిస్మమును క్రైస్తవులకు మరణము, పాతిపెట్టబడుట, మరియు క్రీస్తు పునరుత్థానము యొక్క రూపమని వ్యాఖ్యానించక ముందే కొన్ని మత సమూహాలు కడుగుకొనుటను అనుసరించేవి (రోమా. 6:1–6). సమయం గడిచే కొలదీ, సున్నతికి అయినట్టుగా, క్రైస్తవులకు బాప్తిస్మముకు మరియు ప్రభు రాత్రి భోజనమును అనుమతించుటకు వాటి ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కోల్పోయే మరియు అర్థరహిత ఆచారములుగా మారే అవకాశం ఉంది. దేవుని ఆత్మ ద్వారా లోపల ఉన్న హృదయ సున్నతి లేకుండా బయట ఉండే శరీర సున్నతి సరిపోదు అని పౌలు నొక్కి చెప్పెను (రోమా. 2:28, 29).

కొలొస్సయులకు వ్రాసిన పత్రికలో, పౌలు బాప్తిస్మము మరియు సున్నతిని కలిపి ప్రస్తావించెను. కొలొస్సలోని అన్య క్రైస్తవులు శరీర పరంగా సున్నతి పొందనప్పటికీ, వారు "క్రీస్తు సున్నతి" యందు "చేతులతో చేయబడని" సున్నతి పొందుతూ ఉన్నారని అపొస్తలుడు పునరుద్ఘాటించెను (కొలస్సి. 2:11). తరువాత "క్రీస్తు సున్నతి" ఒక మనుష్యుడు శారీరకంగా (చేతులతో) "బాప్తిస్మములో [క్రీస్తు]తో పాతిపెట్టబడి" మరియు "ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కుడా లేచితిరి" అని అతడు వివరించెను (కొలస్సి. 2:12). చివరిగా, "[వారి] అపరాధముల వలననూ మరియు శరీరమందు సున్నతి పొందకయుండుట వలన చచ్చినవారై" యుండిననూ, ఒక ఆత్మీయ సున్నతి వారిమీద జరపబడును, "[వారి] అందరి అపరాధములను" క్షమించుట ద్వారా క్రీస్తుతో "కలసి జీవింపచేసెను" (కొలస్సి. 2:13). కొలస్సియులకు ఆధ్యాత్మిక సున్నతిని చేయువాడు దేవుడు మాత్రమే, మరియు ఆయన నేడు మన మీద అదే కార్యమును అమలు చేయుచున్నాడు: మనము విశ్వాసముతో లోబడి, నీటి బాప్తిస్మము ద్వారా క్రీస్తుతో పాతిపెట్టబడినప్పుడు, ఆయన మన హృదయ పాపములను క్షమించును (తుడిచి

వేయును). బాప్తిస్మములో, యేసు శారీరకముగా పొందినదానిని ఆధ్యాత్మికముగా మరియు ప్రతికాత్మకంగా పశ్చాత్తాప పడుతున్న విశ్వాసి అనుభవించును. ఈ పాప మరణము తరువాత, నూతనజీవితములో నడచుటకు ఒక క్రొత్త క్రైస్తవుడు లేచును (రోమా. 6:3–6).

*దేవుడు మనలను ముందుకు నడిపించును* (17:15–22). నిబంధన నెరవేర్పు కొరకు దేవుడు ఒక నూతన అసాధ్యముగా అనిపించుచున్న సాధనము ఏర్పరచుకొనెను. అబ్రాహాము కుమారుడు మరియు వారసులు అనే వాగ్దనములో ఇప్పుడు తన భార్యయైన శారా కూడా చేర్చబడి కుదించడం జరిగింది, ఆ వాగ్దాన పుత్రునికి ఈమె తల్లి. హాగారు ప్రయోగం ద్వారా అద్దె గర్భం అనేది సరిపోదు అని ఇరువురికి అర్థమైంది. వాగ్దాన కుమారునికి అబ్రాహాము తండ్రి అయి ఉండాలి అనేది ఎంత ముఖ్యమైనదో ఆ కుమారునికి శారాయే తల్లి అయి ఉండాలి అనేది కూడా అంతే ముఖ్యమైనది.

గొడ్రాలైన తన మొదటి భార్య శారా ద్వారా దేవుడు పితురునికి సంతానం కలుగజేయుననుటకు సూచనగా శారాయి పేరును శారాగా మార్చాడు (17:15). పేరులు మధ్య వ్యత్యాసం పక్కన పెడితే తొంబై సంవత్సరముల స్త్రీ నుండి కుమారుడు జన్మించడం అనేది అబ్రాహాముకు గొప్ప ఆశ్చర్యం కలిగించింది. అతడు నేలమీద పడి అవిశ్వాసంలో నవ్వి, దానికి బదులుగా రాజులను దేశములను పొందుటకు తాను ఆలోచన చేసిన విధానం మెరుగైనదని దేవునికి తెలిపాడు– అనగా, ఇష్మాఎలును తన వారసునిగా గుర్తించాలి (17:16–18). అసలు దేవుడు ఈ కుమారుని వాగ్దాన పుత్రుడుగా ఎందుకు అంగీకరించడంలేదు అన్న విషయం అబ్రాహామును నివ్వెరపరచింది. నిశ్చయముగా అబ్రాహాము అపోహపడ్డాడు. మరింత గొప్ప విశ్వాసం చూపించాల్సిన అవసరత ఇక్కడ అబ్రాహాముకు ఏర్పడింది. మనము అనేకసార్లు ఇటువంటి పరిస్థితులలో ఉండి ఉంటాం. ఏదైనప్పటికీ దేవునికి అబ్రాహాము సలహా అవసరం లేదు. మనది కూడా అవసరం లేదని ఇక చెప్పనేల? దేవునికి తానేమి చేస్తున్నాడో ఆ విషయం తనకి తెలుసు మరియు ప్రతి విషయం దేవుడు తన ఆధీనంలో పెట్టుకొని యున్నాడు; మన విశ్వాసలేమితో వ్యవహరించిన రీతిలోనే అబ్రాహాము యొక్క అల్పవిశ్వాసంతో సహనంగా వ్యవహరించాడు.

జనముల తండ్రి అయిన అబ్రాహాముకు నేర్చుకోవటానికి కష్టమైన పాఠం ఇది. నెరవేర్పులేని వాగ్దానాలతో చాలా సంవత్సరములు సంఘర్షించిన జనములకు తండ్రికి ఇది నేర్చుకొనవలసిన కష్టమైన పాఠం. పరిశుద్ధ గ్రంథంలో అబ్రాహామును విశ్వాస వీరునిగా పేర్కొనడం జరిగింది, ఎందుకంటే అసలు శారా ద్వారా దేవుని వాగ్దాన కుమారుడు పుట్టే మార్గము కనబడనప్పటికీ ఆయన నమ్మాడు. మనవ కోణంలో ఆలోచిస్తే దేవుడు వాగ్దానం చేసినది అసాధ్యం; కానీ పౌలు అంటున్నాడు అబ్రాహాము దేవుని "నమ్మెను" "ఆయన మృతులను సజీవులగా చేయువాడును

లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైయున్నాడు" (రోమా. 4:17). ఇంకా అపొస్తలుడు మాట్లాడుతూ పితరుని "శరీరము మృతతుల్యమైనట్టుగానే" "శారా గర్భమును మృతతుల్యమైనట్టు" ఆలోచించినప్పటికీ "తాననేక జనములకు తండ్రి యగునట్లు, నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను" (రోమా. 4:18, 19).

నిరీక్షణకు ఆధారము లేనప్పుడు నిరీక్షణ కలిగి, నమ్మి అనేక జనములకు తండ్రి ఆయెన. నిరీక్షణకు ఆధారము లేనప్పుడు నిరిక్షించుట అనేది దేవుని పిల్లలకు ఎప్పుడు ఒక సవాలే. తరువాత కాలంలో ఇశ్రాయేలియులు ఐగుప్తులో ఉన్నప్పుడు వారికీ అబ్రాహాము దేవుడు, ఇస్సాకు దేవుడు, యాకోబు దేవుడు, గురించి కాంతిహీనమైన జ్ఞాపకం మాత్రమే ఉంది; అయినప్పటికీ వారు విగ్రహారాధనలో పడిపోయి ఐగుప్తు దేవతలను ఆరాధించిరి (యెహో. 24:14). వారు మృతులను పోలినవారై ఈ లోకంలో సంచరిస్తూ ఎటువంటి ఆత్మీయ లేదా భౌతిక రక్షణ లేకుండా తిరుగుచున్నారు. చివరిగా దేవుడు మోషే ద్వారా కల్పించుకొని ఐగుప్తియుల మీదకు పది తెగుళ్లు పంపించి వారిని ఐగుప్తు దాస్యత్వములో నుండి స్వాతంత్ర్యములోనికి విడిచిపెట్టబడినట్లు చేసారు. ఐగుప్తియులు తెగుళ్లు చేత తీవ్రంగా బాధించబడిన తరువాత ఆ నేల తెగుళ్లు చేత సిద్ధము చేయబడిన తరువాత వారి యొక్క గర్వము విరిగి కూలిపోయింది. ఇశ్రాయేలీయులను పంపించాలని ఫరో నిర్ణయించాడు. వారు ఐగుప్తు వదిలి బయటకు వెళ్లుచుండగా ఫరో తన మనస్సు మార్చుకొని వారి వెనుక సైన్యమును పంపించాడు. హెబ్రీయులు మధ్యలో ఇరుక్కుపోయారు వారి యెదుట సముద్రము మరియు వెనుక ఐగుప్తు సైన్యము. మానవ కోణంలో అటువంటి సమయంలో విడుదల అనేది అసాధ్యం అనిపిస్తుంది.

అ సమయంలో దేవుడు అద్భుత రీతిలో కార్యము చేసాడు. అప్పుడు ఆయన వణుకు పుట్టించే ఆజ్ఞ ఇశ్రాయేలీయులకు మోషే ద్వారా దేవుడు ఇచ్చాడు. అది ఇశ్రాయేలీయులకు మరణదండన వంటిదిగా అనిపించింది: "ముందుకు సాగండి" (సముద్రములోనికి) (నిర్గమ. 14:15). మోషే తన కఱ్ఱను పైకెత్తి అ సముద్రము వైపు చెయ్యి చాపగా నీరుపాయలుగా చీలేను. ఇరువైపుల నీరు గోడగా నిలిచిపోయెను (నిర్గమ. 14:16, 21, 22). అప్పుడు వారి యెదుట, వారి పైన, వారి వెనుక, మేఘస్తంభము నిలిచెను. ఈ మేఘస్తంభము రాత్రియందు అగ్ని స్తంభముగా ఉండి ఐగుప్తియుల సైన్యము ఇశ్రాయేలీయులకు పట్టుకాకుండా వారికీ అడ్డుగా నిలిచింది (నిర్గమ. 14:19-24). మానవ దృష్టి నుండి చూస్తే ఇదంతా అసాధ్యము! ఇశ్రాయేలీయులు "గాఢాంధకారపు లోయలో" సంచరించగా (కీర్తనలు 23:4), మోషే యొక్క నాయకత్వం ద్వారా ఏదో విధంగా వారిని క్షేమంగా అద్దరికి నడిపిస్తాడని వారు విశ్వసించవలసి యుండెను జలసమాధిగా కనపడుతున్న ఆ సముద్రము వారి ఆవల ఉన్న నూతన జీవితానికి మార్గమైయింది. పౌలు ఈ

యొక్క అనుభావాన్ని 1 కొరింథీ. 10:1, 2 వచనాల్లో బాప్తిస్మముతో పోలుస్తున్నారు. ఒక అసాధ్యమైన విడుదల దేవుని శక్తి ద్వారా వాస్తవాన్ని సంతరించుకుంది. హెబ్రీ గ్రంథకర్త ఇశ్రాయేలీయులు “విశ్వాసం ద్వారా ఎఱ్ఱ సముద్రంలో పడి నడిచిపోయిరి” అని చెప్పుచున్నాడు (హెబ్రీ. 11:29). కానీ ఆవలి ఉన్న దేవుని రక్షణను అనుభవించుటకు విధేయతతో కూడిన విశ్వాసం వారి పాదములను అంధకారములోనికి నడిపించెను (నిర్గమ. 14:20, 22, 24).

*మనము సందేహించకూడదని దేవుడు ఆశిస్తున్నాడు* (17:23–27). దేవుని యొక్క నిబంధనా ఆజ్ఞకు అబ్రాహాము శీఘ్రముగా విధేయుడైనాడు. దేవుడు నిబంధనను పునరుద్ధరించినప్పుడు, మరియు తాను ఎన్నిక చేసిన క్రొత్త పేరులను తనకు, శారాకు ఇచ్చినప్పుడు, మరియు వాగ్దాన పుత్రునికి (ఇస్సాకు) పేరు ఇచ్చినప్పుడు తాను విశ్వాసములో ఉజ్జీవమును పొందుకొనెను. ఇష్మాయేలు అతని వారసుడు కానప్పటికినీ, దేవుని అధికమైన దీవెనలు తన మీద ఉండునని మరియు పన్నెండు మంది రాజులకు పితరుడు మరియు గొప్ప జనమునకు మూలపురుషుడు అగునని అబ్రాహాము తెలుసుకొనుట ద్వారా ప్రోత్సహించబడెను (17:20). నిబంధన యొక్క నూతన చిహ్నమునకు సంబంధించిన దేవుని ఆజ్ఞను అనుసరించుటలో విశ్వాసులకు తండ్రి సందేహించడు. ఆదికాండము యొక్క రచయిత ప్రకారము, అబ్రాహాము అదే రోజు సున్నతి పొందెను. తరువాత, తన కుమారుడైన ఇష్మాయేలును మరియు తన పురుష దాసులందరినీ అదే దినమున వారి గోప్యాంగచర్మమును సున్నతి చేయుటకు తీసుకొనిపోయెను (17:23–27).

దేవుడు ఎల్లప్పుడూ కోరేది అబ్రాహాము వంటి విధేయత అనే చురుకైన ప్రత్యుత్తరం. ఇది విశ్వాసమునకు చిహ్నము మరియు తన ప్రజలను ప్రేమించే, ప్రభువుకు ప్రశంస. దేవుడు మన శ్రేయస్సును కోరేవాడు మరియు ఆయన దీవెనలు అనుభవించుటకు మన జీవితములు ఏ మార్గములో వెళ్ళాలో చూపుతాడు. ప్రేమించే పరలోకపు తండ్రిగా, అవిధేయత యొక్క ఫలములను మనము అనుభవించకుండ ఉండుటకు ఆయన ఎల్లప్పుడూ దీనిని మన మంచి కొరకు చేస్తాడు.

సందేహించడము వలన వచ్చు అపాయమునకు విషాద ఉదాహరణ ఏమిటంటే కనానులో జయమును గూర్చి దేవుని యొక్క వాగ్దానమును అడుగుటలో త్వరగా పాటించటానికి ఇశ్రాయేలు యొక్క తిరస్కరణ. వారు మోషేకు, అహరోనుకు, కాలేబుకు, మరియు యెహోషువకు వ్యతిరేకముగా సణుగుకొని వారిమీద రాళ్లు వేయుటకు పూనుకొన్నారు; కానీ వారి తిరుగుబాటు యొక్క ఎత్తు దేవునికి వ్యతిరేకముగా ఉన్నది. చెడు ఉద్దేశములు కలిగి మరియు ఖడ్గము చేత చచ్చుటకు వారిని అరణ్యములోనికి తెస్తున్నారని వారు అతనిని నిందించారు (సంఖ్యా. 14:1–10). వారి అవిశ్వాసము వలన వచ్చిన తిరుగుబాటు

అను పాపమును, క్షమించమని మోషే ప్రజల కొరకు ప్రభువును వేడుకొనెను. దేవుడు జనమును క్షమించెను; అయితే, తిరుగుబాటుదారులైన మొదటి తరము చనిపోవు వరకు అరణ్యములో నలువది సంవత్సరములు తిరుగుట అనునది వారి పాపమునకు తాత్కాలికమైన ఫలము. గొప్ప విషాదము ఏమిటంటే ఇశ్రాయేలీయులకు ఐగుప్తునుండి బయటకు వచ్చుటకు తగినంత విశ్వాసము కలదు, కానీ దేవునికి లోబడుటకు మరియు వాగ్దాన భూమిలో ప్రవేశించుటకు తగినంత విశ్వాసము లేదు (సంఖ్యా. 14:19–35). హెబ్రీ పత్రిక రచయిత ఇశ్రాయేలీయుల వలె దేవుని నుండి వెనుకకు మళ్లుటలో అవిశ్వాసము అను చెడు హృదయము కలిగియుండవద్దని క్రైస్తవులకు హెచ్చరికగా ఈ కథను ఉపయోగించాడు (హెబ్రీ. 3:7–12). నలభై సంవత్సరములు తన ప్రజలపై దేవుని యొక్క కోపమును ఆయన నొక్కి వక్కాణించాడు, వారి “శరీరములు అరణ్య ప్రదేశములో పడిపోవుటకు” కారణము వారి అవిధేయతకు దారి తీసిన అవిశ్వాసమే (హెబ్రీ. 3:17–19).

సువార్తకు (మంచి శుభవార్తకు) వేగవంతమైన విధేయత అనునది ప్రాముఖ్యమైనది; సౌకర్యవంతమైన సమయం వచ్చేవరకు దానిని వాయిదా వేయకూడదు. రక్షణ విశ్వాసము ఎల్లప్పుడూ విధేయత విశ్వాసమే (యోహాను 3:36; హెబ్రీ. 5:8, 9). క్రొత్తనిబంధనలో, ప్రజలు పాపము నిమిత్తము పశ్చాత్తాపము పొంది యేసు క్రీస్తును రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించినప్పుడు, బాప్తిస్మమును గూర్చి వారు సందేహించలేదు. పెంతెకోస్తు దినమున, ప్రకటింపబడిన సువార్తను మొదట వినినప్పుడు అదే దినమందు మూడు వేలమంది బాప్తిస్మము పొందెను (అపొ. 2:37–41). అనేక ఉదాహరణలు ప్రదర్శింపబడినట్టుగానే, అపొస్తలుల కార్యములు పుస్తకమంతా అదే మాదిరిని అనుసరించినది. సమరయుల సందర్భములో తక్షణ విధేయతే ఉద్దేశితమైనది (అపొ. 8:12, 13), మరియు అది ఐతియొపీయ నపుంసకుడు (అపొ. 8:35–39), తార్సులోని సౌలు (అపొ. 9:17, 18; 22:12–16), కొర్నేలీ మరియు తన కుటుంబము (అపొ. 10:30–48), లూదియ మరియు ఆమె కుటుంబము (అపొ. 16:13–15), చెరసాల నాయకుడు మరియు అతని కుటుంబము (అపొ. 16:25–34), క్రిస్పు మరియు తన కుటుంబము (అపొ. 18:8) యొక్క మార్పు సమాచారాలలో కూడ పేర్కొనబడినది. సువార్త ఆహ్వానానికి వారి విధేయతను వాయిదా వేయడం చేత దేవుని కృప మీద ప్రజలు ఎప్పుడూ సాహసించకూడదు. పౌలు కొరింథీయులకు చెప్పిన విధముగా, “ఇదిగో, ఇప్పుడే, ‘అంగీకరించే సమయము,’ ఇదిగో, ఇప్పుడే ‘రక్షణ దినము’ ” (2 కొరింథీ. 6:2).

## సూచనలు

[1]ఈ హెబ్రీ పేరు కొని ఆంగ్ల బైబిల్లలో "El Shaddai" గా అనువదింపబడినది (NJPSV; NJB). [2]బైబిలు విమర్శకులు ఆదికాండములో పితృస్వామ్య వినియోగించిన "యెహోవా " అను పేరును గూర్చి (12:8; 13:4; 14:22; 21:33; 22:14; 26:22, 25; 27:7; 28:16, 21) మరియు నిర్గమాఖాండము 6:3లో దేవుని యొక్క ప్రకటన: "నేను సర్వశక్తిగల దేవుడను పేరున అబ్రాహాము, ఇస్సాకు, మరియు యాకోబులకు ప్రత్యక్షమైతిని కాని యెహోవా అను నా నామమున నెను వారికి తెలియబడలేదు" నాకు మధ్య సంఘర్షణ చూచిరి. తరువాత వాక్య భాగాలలో, తన ప్రజలకు "యెహోవా" అను పేరు తెలియదు అని చెప్పడం జరుగలేదు. దానికి బదులుగా, ఐగుప్తులో శక్తివంతమైన విడుదలనిచ్చే చర్యలైన పది తెగుళ్లను పంపడము మరియు ఎర్ర సముద్రమును పాయలుగా చేయడం వంటి సందర్భములో దేవుడు తన పేరునకు (నిర్గమ. 3:14, 15) గల గొప్ప ప్రాముఖ్యతను బహిర్గతం చేస్తున్నాడని తెలియుచున్నది. "యెహోవా" (יהוה, *YHWH*) అను పేరు (הָיָה, *hayah*) అను హెబ్రీ క్రియకు సంబంధించినది. ఆయన "కార్యములకు కారకుడు, జరిగే, లేదా జరిగేటట్లు" చేయు దేవుడు. [3]Victor P. Hamilton, "שַׁדַּי" in *TWOT*, 2:907; see Talmud *Hagigah* 12a. [4]Jon D. Levenson, "Genesis," in *The Jewish Study Bible*, ed. Adele Berlin and Marc Zvi Brettler (New York: Oxford University Press, 2004), 37. [5]J. Barton Payne, "תָּמִים," in *TWOT*, 2:973–74. [6]ఈ సూచనలు ఇశ్రాయేలు దేశమును, అబ్రాహాము, ఇస్సాకు, మరియు యాకోబుల ఏర్పరచబడిన వారసుల వరుస తెలుపుచున్నవి. [7]J. Barton Payne, "אַבְרָהָם," in *TWOT*, 1:6. [8]యోనా ఆ గొప్ప మత్స్యము కడుపులో కేవలము "మూడు రాత్రులు మూడు పగళ్లు," రోజులు ఉన్నప్పటికినీ, అతడు పద్యరూపకములో "భూమి దాని అంచుల మట్టుకు ఎల్లప్పుడును [అతని] చుట్టూ ఉన్నది" (యోనా 1:17; 2:6; వక్కాణం జోడించబడినది). [9]తనకు ఒక కుమారుడు (సమూయేలు) ఇవ్వబడినట్లైతే "అతని జీవిత కాలమంత" తనని దేవునికి సమర్పించుకొందును, అని హన్నా మ్రొక్కుకొనెను – అను భావన "ఎల్లప్పుడు" ఉండునని అనువదించబడినది (1 సమూ. 1:11, 22; వక్కాణం జోడించబడినది). [10]Jack M. Sasson, "Circumcision in the Ancient Near East," *Journal of Biblical Literature* 85, no. 4 (December 1966): 475–76.

[11]John A. Wilson, trans., "Circumcision in Egypt," in *Ancient Near Eastern Texts: Relating to the Old Testament*, 3d ed., ed. James B. Pritchard (Princeton, N.J.: Princeton University Press, 1969), 326. [12]Robert G. Hall, "Circumcision," in *The Anchor Bible Dictionary*, ed. David Noel Freedman (New York: Doubleday, 1992), 1:1025–26. [13]NIVలో ఉన్న "అవును, కాని," అను మాట సాధ్యమైనప్పటికి, ఈ సందర్భములో సహాయపడుటకంటే ఎక్కువ సందేహపరచునట్టిదిగా యున్నవి. [14]William Shakespeare *Romeo and Juliet* 2.2.43–44.